# పశ్చిమ గోదావరి గిరిజనుల భూపోరాటంలో రెండోదశ

## 2000 సంవత్సరం నుండి మలుపుతిరిగిన రికార్డు తనిఖీ పోరాటం

## అధికారులకోసం గిరిజనుల ప్రకటన

దీ. 13.04.2001 న ఏ చట్టాలైనా పోరాడితేనే వచ్చాయి - పోరాడితేనే అమలు జరుగుతాయి అని ఎనిమిది పేజీల కరపత్రం వేశాము. అప్పటినుండి నేటిదాకా పరిస్థితుల గూర్చి తెలియచేస్తూ ఈ కరపత్రం ప్రచురిస్తున్నాము.

### అధికారులు తనిఖిచేశామని చెప్పి తయారు చేసిన రికార్డు కోసం పోరాటం:

ది.24-11-1999 న జరిగిన జిల్లా శాంతిసంఘం సమావేశంలో దర్భగూడెంలో రికార్డుల తనిఖీ తరువాత తయారు చేసిన రికార్డుల కాపీ మాకివ్వలేదని చెప్పాము. తగిన చర్యతీసుకోవలసిందిగా, జిల్లాకలెక్టర్ జీలుగుమిల్లి MRO ను ఆదేశించారు. చూసిచూసి ఆయన ఇవ్వకపోవడంతో హైకోర్టు ఆర్డరు ద్వారా ఆ రికార్డు 2001లో సంపాదించుకున్నాము. అలాగే మిగతా గ్రామాలలో గల జిల్లా కమిటీ సభ్యులు - సరియం రాములమ్మ, మడకం లక్ష్మి వగైరాలు సంపాదించుకున్నారు. ఆ రికార్డులో మాకు గల అభ్యంతరాలు, ఆసామి వారీగా సర్వేనెంబరు వారీగా తెలియపరచాము. జీలుగుమిల్లి MRO నాలుగైదు సార్లు రైతులను పిలిచి దస్తావేజులు తెప్పించి ఏమి తేల్చలేదు.

బుట్టాయిగూడెం MRO నుండి ఇలాగే చాలా గ్రామాలవారు మా పద్ధతిలోనే రికార్డు తీసుకున్నారు. MRO కు తమ ప్రతినిధితో సంప్రదించి తేదీలు నిర్ణయించుకొని దస్తావేజుల తనిఖీ చేపట్టాలని వారు తెలియపరచారు.

### పట్టాదారుల లిస్ట్ ఇపుడు ఎక్కడినించి వచ్చింది:

ఇప్పుడు పట్టాదారుల లిస్ట్ పంచాయితీ ఆఫీసులో, పోలీస్టేషన్లోపెడతాం అంటున్నారు. తనిఖీ పూర్తికాకుండా మా అభ్యంతరాలకు వ్రాతపూర్వకంగా సమాధానం చెప్పకుండా పట్టాదారుల లిస్ట్ ఎలాతయారైంది?

పాయం గంగమ్మ కేసు మొదటి దశలోనే, సర్వేటీములు గిరిజనులు లేవనెత్తిన అభ్యంతరాలకు వ్రాత పూర్వకంగా సమాధానం ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. రెడ్డిగణపవరంలో జరిపిన తనిఖీ తప్పులతడక అని కోర్టు ప్రభుత్వకార్యదర్శి ముందే నిరూపించింది. దొరమామిడి లో తనిఖీ వాయిదా వేయించుకున్నారు. ఇక అక్కడ అంతే సంగతులు. ఇక ఎక్కడ సర్వే సరిగా జరిగిందని పట్టాదారుల లిస్టు తయారు చేశాం అంటున్నారు?

### తనిఖికి పాటించవలసిన పద్ధతులు అమలులో ఉన్నాయి:

పైగా 13-8-2001న మార్గదర్శకసూత్రాలు (5.12.1997 నాడు జారీచేసినవి) అమలులో ఉన్నాయని ప్రభుత్వం ప్రకటించింది. దీని ప్రకారం జిల్లా శాంతి సంఘం సమావేశం పెట్టాలి - ఈ సూత్రాల ప్రకారం తమస్థాయిలో అధికారులు తమ పనులు పూర్తి చేయాలి.

**జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటైన శాంతి సంఘం ఎంత లక్షణంగా ఉందో చూడండి:**

**సభ్యుల జాబితా ఇదీ:** ఈ జాబితా అయినా24.1.2000 న కోర్టు కమీషనర్‌ను నియమించినపుడు బయటపెట్టారు. (అంతకుముందు కబురువస్తే శాంతి సంఘం మీటింగ్‌కు పోవడం తప్ప, సభ్యులెవరో ఎవరికీ తెలియదు).

1. మిడియం భూలక్ష్మి, వెంకటరెడ్డిగూడెం 2. మిడియం కోనయ్య, మనుగోపుల 3. సవలం బాలరాజు, కోయనాగంపాలెం 4. కనమత రెడ్డి సోమిరెడ్డి, రెడ్డి నాగంపాలెం 5. కోటం ఎర్రియ్య, పెదరాల 6. కలుం బుల్లబ్బాయి, కుంకాల (పోలవరం మండలం) 7. సరియం వెంకటస్వామి, సీతప్పగూడెం 8. శివుడి వెంకన్న, గణపవరం 9. కోనతాల హనుమంతు, కొమ్ముగూడెం 10. దూవెల సంకురు, దొరమామిడి 11. బన్నెబుచ్చిరాజు, పాలకుంట, (బుట్టాయిగూడెం మండలం) 12. యమ్. ఈశ్వరయ్య, జంగారెడ్డిగూడెం 13. కోమరం సోమరాజు, దిబ్బగూడెం 14. పండు నారాయణ, పండువారిగూడెం 15. నూపా ముత్యాలరావు, పాములవారిగూడెం 16. గుజ్జు ముత్యాలు, జిల్లెలగూడెం 17. మడకంలక్ష్మి, వంకావారి గూడెం 18. కుంజా ముత్యాలు, బర్రింకలపాడు (చనిపోయాడు) 19. కుంజా పాపారావు, లంకాలపల్లి 20. తెల్లం కృష్ణవేణి, పాతచీమలవారిగూడెం (జీలుగుమిల్లి మండలం).

**గిరిజనేతర సభ్యులు:**

1. కొనకళ్ళ నాగేశ్వరావు 2. కొప్పుల రామిరెడ్డి 3. ముప్పిడి సుగుణ 4. అలవాల ఝాన్సీ, దర్భగూడెం 5. కుర్రా సుధాకర్, వంకావారి గూడెం 6. వనమా పుల్లారావు, రాచన్నగూడెం 7. ఈడుపుగంటి రత్నమాణిక్యం 8. ముళ్ళపూడి గుణసుందరి 9. కాసాని నాగేశ్వరావు, పి.రాజవరం 10. దాసరి వరప్రసాదరావు, పూచికపాడు 11. గారపాటిరంగారావు, నెర్సుగూడెం 12. కె.యల్.నరసింహారావు 13. ముప్పిడి వెంకటరెడ్డి 14. గద్దమణుగుల రవికుమార్, జీలుగుమిల్లి 15. తాటి రాజులు, తాటి రామన్నగూడెం 16. బరగాడ రాములమ్మ, మడకంవారిగూడెం జీలుగుమిల్లి మండలం 17. నందిన అనురాధ 18. కరాటం రాంబాబు 19. నిక్కొన రామారావు 20. గెడా నాగవెంకట సత్యన్నారాయణ వరప్రసాద్ 21. కరాటం రెడ్డి నాయుడు, బుట్టాయిగూడెం 22. పుసులూరి ఉదయభాస్కర్ , గణపవరం 23. కాకర్ల అనందరావు, దొరమామిడి (చనిపోయారు) 24. బందల రెడ్డియ్య, అచ్చయ్యపాలెం 25. వెంట్ర ప్రగడ రాధాకృష్ణమూర్తి, కొమ్ముగూడెం 26. వనపర్తి నాగేశ్వరావు, రామన్నపాలెం 27. నోరి సోమసుందరం, ప్రగడపల్లి 28. మద్దాల నర్సింహమూర్తి, దొండపూడి 29. నందమూరి వీరవెంకట సత్యన్నారాయణ, రాజంపాలెం 30. హోతా శ్రీరామచంద్రమూర్తి, హూకుంపేట (పోలవరం మండలం) 31. ఆర్.యల్.కె.దేవీచౌదరి, కన్నాపురం (కొయ్యలగూడెం మండలం).

1. మొత్తం 51 మంది సభ్యులలో 29 మంది గిరిజనేతరులు 19 మంది గిరిజనులు, ఇద్దరు శక్తి సంస్థవారు ఒకరు సి.పి.యం.వారు.
2. గ్రామాల వారీగా చూస్తే గణపవరం గ్రామంనుండి ఇద్దరు గిరిజనేతరులు, జీలుగుమిల్లినుండి ముగ్గురు గిరిజనేతరులు, పాలచర్ల రాజవరంనుండి ఇద్దరు గిరిజనేతరులు, బట్టాయిగూడెం నుండి నలుగురు గిరిజనేతరులు, నెర్సుగూడెం, రాచన్నగూడెం, పూచికపాడునుండి ఒక గిరిజనేతరుడు మాత్రమే సభ్యులు.

దర్భగూడెంలో నలుగురు గిరిజనేతరులతో పాటు ఇద్దరు గిరిజనులు సభ్యులు. వంకావారిగూడెం నుండి ఒక గిరిజన మహిళ ఒక గిరిజనేతరుడు మాత్రం సభ్యులు. బర్రింకలపాడుకు ప్రాతినిధ్యం వహిస్తున్న గిరిజనుడు సిరిముత్యాలు మూడేళ్ళ క్రితమే మరణించారు.

కొమ్ముగూడెం, దిబ్బగూడెం, తాటిరాముడుగూడెం, మడకంవారిగూడెం, లంకాలపల్లి, దొరమామిడి నుండి ఒకొక్క గిరిజనుడు మాత్రమే సభ్యులు.

**ఈ సభ్యులను ఎలా ఏపద్ధతిన ఎన్నిక చేసారు.** గ్రామ సర్పంచి, గ్రామ కార్యదర్శి ముగ్గురు గిరిజనులు ముగ్గురు

గిరిజనేతరులు (ఒక షెడ్యూల్డ్ కేస్ట్, ఒక బి.సి. ఒక ఒ.సి, వీరిలో ఒకరు మహిళ)లతో **గ్రామ కమిటీ వేసినట్లు చెప్పుకున్నారు. ఎక్కడ ఉన్నాయి ఈ కమిటీలు.** వాటిలో సభ్యులు ఎవరు? వారితో ఎప్పుడు ఏం సంప్రదించారు. మరి పట్టాదారుల లిస్ట్ ఎలా తయారైంది!

ఇక జీలుగుమిల్లి రెవిన్యూ వారు హక్కుల తనిఖీ (ఎంజాయ్‌మెంట్ సర్వే) అంటూ పంపిన వర్తమానాల్లో కూడా తనిఖీ జరిగే గ్రామ కమిటీ వివరాలేమి లేవు. జిల్లా కమిటీ సభ్యులకే నోటీసులు పంపారు. ఎంజాయ్‌మెంట్ సర్వే చేపట్టనున్న చాలా గ్రామాలకు ఆ జాబితాలో ప్రాతినిధ్యంలేదు. **కాబట్టి ఈ కమిటీలన్ని మార్చాలి. జిల్లా కమిటి, గ్రామ కమిటీల జాబితా ప్రకటించాలి. గ్రామ కమిటీలో, జిల్లా కమిటీలో మినిట్స్ బుక్ పెట్టాలి.**

**స్టేలు తీసేయించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే:**

హైకోర్టు నుండి స్టేలు వచ్చినాయంటున్నారు. ఈ స్టేలకు మాకు సంబంధంలేదు. 14 రోజులలో స్టే తీయించమని - స్టే రాకముందే భూములు అప్పచెప్పమని ఆర్డర్లున్నాయి. అవి అధికారులు పాటించడం లేదు. కేసులు తొందరగా పరిష్కరించడానికి ఒక బెంచ్ ఏర్పాటు చేస్తామని 1997లోనే హైకోర్టు ప్రకటించింది.

**అన్ని చట్టాల ప్రకారం – రైతుల హక్కులను తనిఖ చేయాలి:**

కేవలం LTR తీర్పులు మాత్రమే సరిపోవు. ఇంకా ఇతర చట్టాలుకూడ చూసి హక్కులు తేల్చే బాధ్యత రివెన్యూ వారిదే - అని ఉత్తర్వులున్నాయి. 70 తర్వాత జరిగిన లావాదేవీలు (పసుపు కుంకుమ లతో సహా) చెల్లవు. 70 కు ముందు తరువాత రిజిష్టర్ కాని అమ్మకాలు ఏవీ చెల్లవు.

**70 తరువాత కొనుక్కుని 70 కి ముందుఅమ్మిన వాళ్ళ చేత చెప్పిస్తున్నారు:**

కొంత మంది రైతులు 70 తరువాత కొనుక్కుని చెల్లదు కాబట్టి 70 ముందు అమ్మిన ఆసామీలను తీసుకొచ్చి వాళ్ళచేత మాదే, మేమే చేస్తున్నాం అని చెప్పిస్తున్నారు. ఇటువంటి కేసులు ఆఫీసులో కాదు; పొలంమీదికి వచ్చి గ్రామస్థుల సమక్షంలో పంచనామా జరిపి దాని ఆధారంగా నిర్ణయించాలి.

**గిరిజనులకు ట్రైనింగ్ ఇప్పించండి:**

మాకు భూసమస్యలు - రికార్డులు గూర్చి ప్రభుత్వం ట్రైనింగ్ ఇప్పించి వివరిస్తే - తెలుసుకోడానికి సిద్ధంగా ఉన్నాము. మేంచెప్పాం మీరువినాలి అంతే - అంటే వినడానికి సిద్ధంగాలేము. ప్రభుత్వం చెప్పిన పద్ధతులు, కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు (మార్గ దర్శక సూత్రాలు) తు.చ. తప్ప కుండా పాటించి రైతుల హక్కుల గూర్చి క్షుణ్ణంగా మాకు తెలియ పరచేదాకా మేం ఊరుకోం. పోలీసు కేసులు మాకు కొత్తేంకాదు. అధికారులు మంత్రివర్గ ఉప సంఘానికి 145 సెక్షన్ విధించి భూవివాదాలు పరిష్కరిస్తూన్నాం అన్నారు. కాని క్రిమినల్ కేసులు పెట్టి గిరిజనులను అరెస్టు చేస్తున్నారు.
ముఖ్యమంత్రి స్వయంగా సమావేశం జరిపి ఉన్నతాధికారులను, గ్రామాలు, ముఖ్యంగా దర్భగూడెం, వెళ్ళమన్నారు. అధికారులు ఈ సారైనా సరిగా కమిటీలు సరిగా వేసి జాగ్రత్తగా పద్ధతులు పాటించి తనిఖీ జరపడం మంచిది.

**ఇష్టం వచ్చినట్లు పట్టాలు ఇస్తే ఊరుకోం – గ్రామ సభ తయారుచేసిన జాబితా యే పట్టాలివ్వడానికి ఆధారం:**

ఇష్టం వచ్చినట్లు పట్టాలు ఇస్తున్నారు అలా కుదరదు. గూడెంలో పట్టాలు ఇవ్వదగిన వారి జాబితా వారివారి అర్హత.

ప్రకారం గూడెం వారీగా గ్రామసభ పెట్టి వ్రాసి ఇస్తాము. దానిలో పొరపాట్లు ఉంటే ఏమిటో చెప్పండి. మీ ఇష్టం వచ్చినట్లు ఇచ్చేపట్టాలు చెల్లవు. ఏ రైతు హక్కు రద్దు చేసి ఏ గిరిజనులకు పట్టాలు ఇచ్చారు ఆ వివరాలన్నీ జిల్లా గ్రామకమిటీలకు అధికారులు చెప్పవలసి వుంది.

ఇట్లు తేది: 02-08-2004

1. పండు పెదకన్నయ్య, 2. సున్నం సురేష్ 3. పండు దుర్గారావు, పండువారిగూడెం 4. తెల్లం కృష్ణవేణి 5. తెల్లం సింగమ్మ 6. పొట్టా ముత్తమ్మ, పాతచీమలవారిగూడెం, 7. తాటి జోగారావు, 8. కుంజా పాపారావు, 9.సరియం రాములమ్మ 10.పూనెం అర్జమ్మ, 11. కుంజా నాగమణి,12. కుంజా ముత్తమ్మ తాటిరామన్నగూడెం 13. దాట్ల లక్ష్మణరావు, లంకాలపల్లి 14. వి.వెంకమ్మ 15. సోయం కృష్ణంరాజు, సిరివారిగూడెం 16. మోడియం చంద్రయ్య, లక్ష్మీపురం, జీలుగుమిల్లి మండలం.

"ఆదివాసీలు రామాయణ కాలం నుండి మైదాన ప్రాంతాలవారి చొరబాటుకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్నారు. ఆ పోరాటం జీలుగుమిల్లిలో మొదలు కాలేదు. ఈ పోరాటాలన్నీ మనకు 'కొత్తవి' గా కనిపించడానికి కారణం మనకు అవి నేర్పుతున్న కొత్త సిద్ధాంత దృక్పథం'.



చాలాకాలంగా ఆదివాసులలో పునాది ఉన్న ఏ కమ్యూనిస్టు పార్టీకూడ '1 ఆఫ్ 70' పోరాటాన్ని ఆదే స్థాయిలో ఎందుకు చేపట్టలేకపోయిందనేది ప్రశ్న.

ఏజెన్సీ గిరిజనుల 1 ఆఫ్ 70 పోరాటం మరొక ఉదాహరణ. అది పశ్చిమ గోదావరి జిల్లాలో ముందుకొచ్చిన తరువాత ఒక్క సి.పి.ఐని మినహాయించి తక్కిన అన్ని వామపక్ష శక్తులూ ఏదో ఒక మేరకు దానికి మద్దతుగా స్పందించాయి. కానీ చాలా కాలంగా ఆదివాసులలో పునాది ఉన్న ఏ కమ్యూనిస్టు పార్టీకూడ '1 ఆఫ్ 70' పోరాటాన్ని ఆదే స్థాయిలో ఎందుకు చేపట్టలేకపోయిందనేది ప్రశ్న. కమ్యూనిస్టు నాయకులలో ఆదివాసీలు లేకపోవడం దీనికొక కారణం అనేది నిజమే కావచ్చు. కానీ సిద్ధాంతం కూడా ప్రతిబంధకంగా పనిచేసిందా? తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని ఆదివాసీలు - ఇతరులు అని వర్గీకరించుకొని అడవిభూమి ఆదివాసీలకే చెందాలని విశ్వసించే దృక్పథానికీ, శ్రామిక రైతాంగాన్ని జాతి, కులం, మతాలకు అతీతంగా ఐక్యపరచి రాజ్యంతో అధికారంకోసం తలపడాలని భావించే దృక్పథానికీ తేడా ఉంటుంది. రెండవ దృక్పథం '1 ఆఫ్ 70' సమస్యను ఒక న్యాయమైన సమస్యగా గుర్తించగలుగుతుంది. కానీ ఒక పరిమితిలోనే. ఆ సమస్య గురించి మరీ ఎక్కువ ఆందోళన చేస్తే అది రైతాంగంలో గిరిజన - గిరిజనేతర విభేదాలను పెంచి అనైక్యతకు దారి తీయగలదు. కానీ, '1 ఆఫ్ 70' పోరాటం మాత్రం ఆదివాసీలే చేపట్టిన ఉద్యమాలలో ముందుకొచ్చినంత బలంగా ఏ కమ్యూనిస్టు గిరిజన ఉద్యమంలోనూ రాలేదు. రిజర్వ్ ఫారెస్ట్ భూముల కోసం పోరాటం చేసినంత పట్టుదలగా గిరిజనేతరుల ఆక్రమణలో ఉన్న ఆదివాసీ భూములపైన కూడ పోరాటం చేయడం సాధ్యమవుతుందనీ దానికి తగిన పోరాట రూపాలు ఆవిష్కరించడం సాధ్యమేననీ ఆదివాసీనే నేర్పవలసి వచ్చింది".

*- కె.బాలగోపాల్, చూపు, జనవరి 1999*